క్లుప్తంగా

నేడు ప్రజాపాలన వేడుకలు

ఖమ్మంవన్‌టౌన్: రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయాల్లో నేడు (మంగళవారం) ప్రజాపాలన దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్టు కార్యాలయ ఇన్‌చార్జ్ తంబూరు దయాకర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం క్యాంపు ఆఫీస్‌లో ఉదయం 8 గంటలకు, కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో 9 గంటలకు జాతీయ జెండా ఆవిష్కరణ ఉంటుందని, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

సాగర్ జలాలు విడుదల చేయకపోతే పోరు తప్పదు

నేలకొండపల్లి: పంటలను కాపాడేందుకు వెంటనే సాగర్ నీరు విడుదల చేయకపోతే పోరు తప్పదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు హెచ్చరించారు. స్థానిక రావెళ్ల భవన్‌లో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికి అందకుండానే పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జలాశయాల్లో నీరు ఉన్న ఇవ్వలేని పరిస్థితుల్లో పాలకులు ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కె.వీ.రెడ్డి, రచ్చా నరసింహారావు, నాగేశ్వరరావు, రామారావు, వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి, ఎడ్ల తిరుపతిరావు, ఆలగడప అంజయ్య, అశోక్, హనుమంతరావు, తెల్లమేకల శేషు, భాస్కర్ పాల్గొన్నారు.

ఘనంగా గో వృషభ కల్యాణం


కల్యాణ క్రతువు జరిపిస్తున్న అర్చకులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని టేకులపల్లి శ్రీవెంకటేశ్వరగోశాల ప్రధాన అర్చకులు ఆరుట్ల శ్రీనివాసచార్యుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా గోవృషభ కల్యాణం జరిపించారు. బోసు బొమ్మ సెంటర్‌లోని శ్రీ వజ్ర గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

బహుమతులు అందజేత


బహుమతులు అందజేస్తున్న నాగరాజు

ఖమ్మం మామిళ్లగూడెం: మిలాదున్ నబీ సందర్భంగా 21వ డివిజన్ లో బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ షేక్ ఉస్మాన్ ఆధ్వర్యంలో దారుల్ ఉలూం మదర్సా గౌసియా పిల్లలకు ఖురాన్ పఠనం ఏర్పాటు చేసి, విజేతలకు సోమవారం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర ప్రచార కార్యదర్శి షేక్ షకీనా, ఖాజాబీ, దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సిద్దాసాహెబ్ , సలిమా, మిరాబీ, తాజుద్, హుస్సైన్‌బీ తదితరులు పాల్గొన్నారు.


నగరంలో సినిమాలు

తిరుమల	సరిపోదా శనివారం
వినోద	ద గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం
సాయిరాం	భలే ఉన్నాడే!
ఆదిత్య	ఆయ్..
శ్రీనివాస	35
సినీ గెలాక్సీ	కమిటీ కుర్రోళ్లు, డిమాంటీ కాలనీ 2

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	40	బచ్చలికూర	3
వంకాయ	56		20
బెండకాయ	40	పాలకూర	3
పచ్చిమిర్చి	28		20
కాకర	56	చుక్కకూర	3
బోడ కాకర	150		20
బీర	60	తోటకూర	3
దొండ	50		20
పొట్లకాయ	60	గోంగూర	5
చిక్కుడు	110		20
గోరుచిక్కుడు	50	మెంతికూర	2
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	35	కొత్తిమీర	1
ఆలుగడ్డ	40		50
చామగడ్డ	48	పుదీన	1
క్యారెట్	60		25
క్యాప్సికం	70	-ఖమ్మం వ్యవసాయం	

మున్నేరులో నిమజ్జనం అవుతున్న గణనాథుడు


రిక్షాలో నిమజ్జనానికి తీసుకెళ్తూ..


కారులో..


బైక్‌పై..


చేతులపై తీసుకొస్తూ..


వెళ్లి రావయ్యా.. విఘ్నేశ్వరా..

ఘనంగా గణనాథుడి నిమజ్జనం

- వైభవంగా శోభాయాత్ర
- అడుగడుగునా అధికారుల పర్యవేక్షణ

భక్తి శ్రద్ధలతో నవరాత్రులు పూజలందుకున్న గణనాథుడికి సోమవారం అంగరంగ వైభవంగా భక్తులు వీడ్కోలు పలికారు. ఊరేగింపులు, శోభయాత్రలు సంబురంగా సాగాయి. ఆనందోత్సాహాల నడుమ డప్పు చప్పుళ్లు, కోలాటాల నడుమ చిన్న, పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేశారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు, తాగునీటి ఏర్పాట్లు చేశారు. ఖమ్మం నగరంలో స్తంభాద్రి ఉత్సవ సమితి, ప్రభుత్వ యంత్రాంగం సంయుక్తంగా శోభయాత్ర కార్యక్రమం గణపతి నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించాయి. నగరం నలుమూలల నుంచి నిమజ్జన కార్యక్రమానికి వచ్చే గణనాథులకు పోలీస్ శాఖ రూట్ మ్యాప్‌ను ఏర్పాటు చేసి, మ్యాప్ ఆధారంగా గణనాథులను నిమజ్జనానికి తరలించారు. అధికారులు పర్యవేక్షణలో అర్ధరాత్రి వరకూ నిమజ్జన కార్యక్రమం కొనసాగింది.

– సాక్షి నెట్‌వర్క్


గాంధీచౌక్ నుంచి నిమజ్జనానికి బయలుదేరిన వినాయక విగ్రహాలు


గణపతిపై పూలు చల్లి నమస్కరిస్తున్న మంత్రి తుమ్మల, పక్కన కలెక్టర్, మేయర్


గణనాథుడిని నిమజ్జనానికి తీసుకెళ్తున్న సిబ్బంది


ఊరేగింపులో నృత్యం చేస్తున్న యువతులు


అధికారుల పర్యవేక్షణ..


శోభాయాత్రలో శ్రీరామ్‌నగర్ ఏకదంత ఉత్సవ కమిటీ


కాల్వొడ్డులో జన సందోహం


నిమజ్జనాన్ని సెల్‌ఫోన్‌లో బంధిస్తున్న స్థానికులు


ఖమ్మంరూరల్: పెదతండాలో..


తీగ్దాల వద్ద మున్నేటిలో..


రంగారావివీధి శుక్రవారపేటలో..


కూసుమంచిలో..


నేలకొండపల్లి: కోలాటంతో ఊరేగింపు


కామేపల్లిలో..


తిరుమలాయపాలెం: సుబ్లేడులో..

మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలి


మజ్జిగ, నీటి పంపిణీ స్టాల్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, మేయర్ నీరజ

ఖమ్మంమయూరిసెంటర్: 30 ఏళ్లుగా డీవైఎఫ్ఐ, ఆవాజ్ త్రీ టౌన్ మండల కమిటీ ఆధ్వర్యంలో గాంధీచౌక్‌లో వినాయక నిమజ్జనం సందర్భంగా తాగునీరు, మజ్జిగ ఏర్పాటు చేయడం అభినందనీయమని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం త్రీ టౌన్ గాంధీచౌక్‌లో డీవైఎఫ్ఐ, ఆవాజ్ త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తాగునీరు, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని మేయర్ పూనుకొల్లు నీరజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ ముస్లిం భాయి భాయి అంటూ నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. మేయర్ నీరజ మాట్లాడుతూ... కుల మత రహితంగా అందరం కలిసి పండుగలు జరుపుకోవాలని దానికి ఇదే నిదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య, సీఐటీయూ రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, 35వ డివిజన్ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు, బండారు యాకయ్య, ఆవాజ్ త్రీ టౌన్ కార్యదర్శి ఎస్‌కె.బాబు, డీవైఎఫ్ఐ త్రీ టౌన్ కార్యదర్శి శీలం వీరబాబు, సైదులు, షరీఫ్, అజార్, సైదా హుస్సేన్, డీవైఎఫ్ఐ అధ్యక్షుడు యర్రా సాయికుమార్, నాయకులు సారంగి పాపారావు, కీత యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు

తాగునీరు పంపిణీ..


తాగునీరు పంపిణీ చేస్తున్న మజీద్ సభ్యులు

ఖమ్మం మామిళ్లగూడెం: నిమజ్జనం సందర్భంగా వచ్చే భక్తులకు ఖమ్మం ప్రకాశ్‌నగర్ మజీద్ సిద్దికి మత పెద్దల ఆధ్వర్యంలో తాగునీరు పంపిణీ చేశారు. సోమవారం మజీద్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని 20వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల లక్ష్మి ప్రారంభించారు. వెంకన్న, మత పెద్దలు షబ్బీర్, దస్తగిరి, రషీద్, అప్సర్, జహీర్, ఖదీర్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే మహిళలకు రక్షణ


మాట్లాడుతున్న లక్ష్మి

ఖమ్మంమయూరిసెంటర్: ఉద్యమాలు బలోపేతం చేయడంతోనే మహిళలకు సమానత్వంతో పాటు రక్షణ ఉంటుందని పీడీఎస్‌యూ రాష్ట్ర మాజీ గర్ల్స్ కన్వీనర్ కిచ్చంచెట్టి లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ అన్నారు. సోమవారం పీడీఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ఎస్సీ గర్ల్స్ హాస్టల్‌లో పీడీఎస్‌యూ 50 వసంతాల స్వర్ణోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలని విద్యార్థి ఉద్యమాన్ని ఉధృతం చేసిన పీడీఎస్‌యూ కోట్లాది మంది విద్యార్థులకు మార్గదర్శిగా మారిందన్నారు. ఈ నెల 30న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో 50 ఏళ్ల వార్షికోత్సవ సభ నిర్వహిస్తున్నామని ఈ సభకు ప్రగతిశీల వాదులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మమత, యశ్వంత్, అనూష, స్పందన, అలేఖ్య, శైలజ తదితరులు పాల్గొన్నారు.

తమ్మినేని పరామర్శ

ఖమ్మంరూరల్: మండలంలోని తల్లంపాడుకు చెందిన సీపీఎం నాయకులు డాక్టర్ బత్తినేని వెంకటేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతుండగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సోమవారం పరామర్శించారు. యోగక్షేమాలు తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. రంగారావు, ఉపేందర్, శ్రీనివాసరావు, వట్టికోట నరేష్, ఎస్. వినోద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి ఆశయాలను సాధిద్దాం


నివాళులర్పిస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: సీతారాం ఏచూరి మృతి తీరని లోటని, ఆయన ఆశయ సాధనకు కార్యకర్తలు అందరూ కంకణ బద్దులు కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పిండిప్రోలులోని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద ఏచూరి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బషీరుద్దీన్, పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, నాయకులు ప్రసాద్, వెంకటేశ్వర్లు, కాంపాటి బాబురావు, దొండేటి నిర్మల్‌రావు, పద్మనాభుల సుధాకర్, రవి, ఉపేందర్, దొడ్డ లింగస్వామి సురేష్, పాపారావు, చల్లా వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి, చామకూరి వీరన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

20న కొబ్బరి చిప్పలకు వేలం

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని ట్రంక్ రోడ్డులో ఉన్న శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానంలో కొబ్బరి చిప్పల పోగు చేసుకునే హక్కు లైసెన్సు కొరకు వేలంను ఈ నెల 20 మధ్యాహ్నం 12:30 గంటలకు నిర్వహిస్తున్నట్టు ఆలయ మేనేజర్ చుండూరు కోటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 నవంబర్ 1 నుంచి 2026 అక్టోబర్ 31 వరకు కాలపరిమితితో రూ. 5 వేల డిపాజిట్‌తో ఈ వేలం ప్రక్రియను నిర్వహిస్తున్నామని తెలిపారు. నిబంధనల మేరకు నిర్వహించే ఈ వేలం పాట కార్యక్రమంలో అర్హులు పాల్గొనాలని కోరారు.

లాటరీలో లడ్డూ కైవసం

ఖమ్మంఅర్బన్: నగరంలోని 10వ డివిజన్ చైతన్యనగర్‌లో చైతన్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పూజలందుకున్న లడ్డూను సురభి సందీప్ అనే భక్తుడు లాటరీ పద్ధతిలో దక్కించుకున్నాడు. కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన లాటరీలో 360 మంది రూ.101తో టికెట్లు కొనగా సోమవారం తీసిన లక్కీ డ్రాలో సందీప్ లడ్డూ దక్కించుకున్నారు. లక్కీ డ్రాను కార్పొరేటర్ చావా మాధురినారాయణరావు తీయగా ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.


లడ్డూ అందజేస్తున్న కమిటీ సభ్యులు

వరద బాధితులకు సరుకుల పంపిణీ


సరుకులు పంపిణీ చేస్తున్న సొసైటీ సభ్యులు

ఖమ్మం మామిళ్లగూడెం: మున్నేరు వరద బాధితులకు ఖమ్మం జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం నిత్యావసర సరుకులు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ మాట్లాడుతూ... నల్గొండ రెడ్‌క్రాస్ సొసైటీ వారు రూ. 4 లక్షల విలువైన సరుకులను 300 కుటుంబాలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నర్సిరెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ పుల్లారావు, ట్రెజరర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి సూర్యప్రకాశరావు, సాదినేని జనార్దన్‌రావు, గజేంద్రుల నాగేశ్వరావు, రాఘవయ్య, మూలగుండ్ల శ్రీహరి పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: మండలంలోని వాల్యాతండాలో వరదబాధితులకు సోమవారం వంద కుటుంబాలకు రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో రూ.లక్ష విలువైన నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు కె.వెంకటరెడ్డి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యుడు బి.చైతన్యకిషోర్, టి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

22న 'నెలనెలా వెన్నెల'

ఖమ్మంగాంధీచౌక్: నెల నెలా వెన్నెల 86వ అభ్యుదయ సాంస్కృతిక కదంబాన్ని ఈ నెల 22న సాయంత్రం 6 గంటలకు నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ(ఆర్క్స్) అధ్యక్ష, కార్యదర్శులు మోటమర్రి జగన్మోహన్ రావు, అన్నాబత్తుల సుబ్రమణ్యకుమార్‌లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం జిల్లా పెందుర్తికి చెందిన నటరాజ్ డ్రమెటిక్ అసోసియేషన్ వారిచే 'శిథిలజీవి' నాటిక ప్రదర్శన ఉంటుందని తెలిపారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు చెరుకూరి వెంకటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు పారితోషకాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఖమ్మం కళా పరిషత్, ప్రజా నాట్యమండలి సాంస్కృతిక సంస్థల సహకారంతో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బురద రాజకీయాలు మానుకోవాలి


కోటయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న దుర్గాప్రసాద్

ఖమ్మంవన్‌టౌన్: ఖమ్మం నగరంలోని 48వ డివిజన్‌కు చెందిన దోరేపల్లి కోటయ్య గుండెపోటుతో మృతిచెందారని, దానిని టీఆర్ఎస్ నాయకులు బురద రాజకీయం చేస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం దోరేపల్లి కోటయ్య ఇంటికి వెళ్లిన పార్టీ బృందం వారి కుటుంబ సభ్యులను పరామర్శి ఆర్థిక సాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రభుత్వం తరుపున వరద సమాయం బ్యాంకులో జమ అయిందన్నారు. వరద బాధితులు ఎవరూ అధైర్యపడొద్దని, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ నాయకులు గుడ్డిగా విమర్శిస్తూ బాధితులను భయ బ్రాంతులకు గురిచేస్తున్నారని వారు విమర్శించారు. నాయకులు బాణాల లక్ష్మణ్, బోజడ్ల సత్యనారాయణ, సాయికిరణ్, రామకృష్ణ, శివ, ఉపేందర్, నవీన్ ఉన్నారు.

సాగునీరు లేకుంటే పంట వదిలేయడమే..


ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు

నేలకొండపల్లి: సాగు నీటిని వెంటనే అందించకుంటే వరి పంటను వదులుకోవాల్సిందేనని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని రాజేశ్వరపురం గ్రామంలో సోమవారం ఎండిన వరి పొలాల వద్ద పాలేరు పాత కాల్వ ఆయకట్టు రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు.. వేలాది రూపాయలు వెచ్చించి వరి పంటలు సాగు చేశామని, తీరా బిర్రు పొట్ట దశలో ఉంటే నీరు అందట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే సాగు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష, పాలేరు రిజర్వాయర్ల వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు ప్రతినిధులు బొనగిరి కిరణ్, యలమద్ది లెనిన్, వడ్లమూడి గురవయ్య, వీరస్వామి, ప్రసాద్, బొనగిరి కిరణ్, పొలంపల్లి వీరబాబు, దమ్మాలపాటి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

చుక్కలు చూపించి.. చూడ ముచ్చటగా మారి..


ప్రకాష్‌నగర్ వంతెన వద్ద అలుగుపోస్తున్న దృశ్యం

ఖమ్మంఅర్బన్: నగరంలోని మున్నేరుపై ప్రకాష్ నగర్ వంతెన వద్ద పది రోజులు క్రితం వచ్చిన వరద ప్రభావంతో చుక్కలు చూపించిన వంతెన వద్ద నేడు చెక్ డ్యాంపై నుండి వరద నీరు పొంగి పొర్లుతుండటంతో చూపరులను ఆకట్టుకుంటుంది. చెక్కు డ్యాం పొర్లుతుండటంతో ప్రవాహంను చూసిన ప్రజలు నాడు ప్రమాదంగా.. నేడు భలే చూడ ముచ్చటగా ఉందంటున్నారు.

